ఆగస్టు 4న జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయండి

- తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మల్లేష్

నవతెలంగాణ-బోధన్‌టౌన్

తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై ఆగస్టు 4వ తేదీన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న కార్మిక గర్జనకు కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఫిల్టర్ బెడ్ వద్ద ఆగస్టు 4న ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే కార్మిక గర్జనకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మక్కయ్య, జ్ఞానేశ్వర్, సురేష్, డి.నారాయణ, జి.రాజు, సత్యనారాయణ కార్మికులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గాంధారి



మండల కేంద్రానికి చెందిన షేక్ సమీనా బేగం ఆరోగ్యం బాగా లేనందున నిమ్స్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయలు ఎల్‌ఓసీని సమినా బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చెర్మెన్ సాయికుమార్, గాంధారి సర్పంచ్ మామ్మాయి సంజీవ్ యాదవ్, రైతు సమితి అధ్యక్షుడు మనోహర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్‌లో జీపీ కార్మికుల సమ్మె విచ్ఛిన్నానికి యత్నం

- పోటీ కార్మికులతో పనులు చేయించేందుకు ప్రయత్నం
- అడ్డుకున్న కార్మికులు, సీఐటీయూ నాయకులు
- తోపులాట ఉద్రిక్త వాతావరణం
- జీతాలు, జీవితాల కోసం జీవోలు..
- వాటిని అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్



సమ్మెలో పాల్గొన్న నాయకులు, కార్మికులు



ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బంది 9వ రోజు సమ్మె శుక్రవారం ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా జీపీ కార్మికులు సమ్మె నిర్వహిస్తుంటే నవీపేట్ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో ఎంపిక కావడంతో శనివారం కేంద్ర బృందం తనిఖీలకు రానుండటంతో ప్రత్యేక అధికారి, డీఎల్‌పీఓ నాగరాజు పోటీ కార్మికులతో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సమ్మె శిబిరం ముందు నుంచి తీసుకెళ్లే యత్నం చేయగా.. కార్మికులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ అడ్డుకున్నారు. దీంతో స్థానిక ఎంపీడీవో సాజిద్ అలీ, ఎంపీఓ రామకష్ణ, ఎస్సై రాజారెడ్డి పోలీసు బందోబస్తుతో కార్మికులు, నాయకులను అడ్డు తొలగించేందుకు ప్రయత్నించగా తోపులాట జరగడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కార్మికులు జీతాలు, జీవితాల కోసం ప్రభుత్వ జీవో 60 అమలు చేయాలని చట్టబద్ధంగా సమ్మె చేస్తున్నారని పోలీసుల దౌర్జన్యంతో సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం విరమించుకోవాలని అధికారులకు కోరారు. గ్రామాలలో కార్మికుల వెట్టి చాకిరి చేయించే జీవో 51 వెంటనే రద్దు చేయాలని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ సమ్మె విరమించబోమని తేల్చి చెప్పడంతో ఎస్సై రాజారెడ్డి, సీఐటీయూ నాయకులు, కార్మికుల మధ్య గంటకు పైగా వాగ్వివాదం జరిగింది. నాయకులు, కార్మికులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తానని పోలీసులు బెదిరించి సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కేసులకు భయపడేది లేదని దళిత కార్మికులపై వివక్ష మానుకొని అధికారులు కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలని నూర్జహాన్ అన్నారు. సమ్మెను అణిచివేయాలని చూస్తే మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. చివరకు కార్మికులు పట్టువీడక పోవడంతో పోలీసులు, అధికారులు వెనుదిరిగారు.

పలు మండలాల్లో..

లింగంపేట్ : తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జీపీ కార్మికులు డిమాండ్ చేశారు. 9వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పంచాయతీలో పనిచేస్తున్న స్వీపర్లకు రూ.15,600 జీతం ఇవ్వాలని, అదేవిధంగా వాటర్ పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, కారోబార్లకు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కారోబార్లను, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని అన్నారు. కార్యక్రమంలో ఆజాం మునీర్, నర్సింలు, గంగామణి, సుశీల, శ్రీకాంత్‌కుమార్ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు తడిఇప్పర్గా గ్రామ సర్పంచ్ ప్రకాష్ గాయక్వాడ్ ఆయనతోపాటు ఆ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ రైస్‌కాన్ సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ డోంగ్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్, పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు.

ఎడపల్లి : తెలంగాణ రాష్ట్రానికి పచ్చదనం, పరిశుభ్రత విషయంలో దేశంలోనే ఏ రాష్ట్రానికి రానటువంటి అవార్డులు మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయని, ఆ అవార్డులకు కారణమైన జీపీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ తీవ్రంగా విమర్శించారు. ఎడపల్లి మండల కేంద్రంలో తెలంగాణ దీక్ష శిబిరంలో సమ్మెలో కూర్చున్న గ్రామపంచాయతీ కార్మికులనుద్దేశించి ఎం.నరేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, గ్రామపంచాయతీ కార్మిక నాయకులు స్వామి, మహేష్, లక్ష్మి, పద్మ గరీంద్ర శ్రీనివాస్, కుంట సంతోష్, రాజయ్య, సాయిలు, రాజమణి, రాజు, భూమయ్య గంగాధర్, రాజు, చిన్న గంగాధర్, శ్రీను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బడ్జెట్ రాలే..!

- బీసీలకు ఆర్థికసాయం ఎప్పుడు..?
- లబ్దిదారుల ఎంపికలో లేని స్పష్టత
- దరఖాస్తుదారుల్లో ఆందోళన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



బీసీ కులవృత్తులకు, చేతివృత్తిదారులకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో లబ్దిదారులను గుర్తించి.. ఈనెల 15న (నేడు) ఎమ్మెల్యేల చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ ఎంతమంది లబ్దిదారులను గుర్తించారో స్పష్టత లేదు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. ఆర్థికసాయం అందించేందుకు ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాలేదని చెప్పడం గమనార్హం.

రూ.లక్ష ఆర్థికసాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గానూ జూన్ 6వ తేదీన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వైబ్‌సైట్‌ను ప్రారంభించారు. జూన్ 20వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించారు. కాగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం సుమారు 23,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇదిలా ఉంటే.. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టి.. జులై 15వ తేదీన (నేడు) ఎమ్మెల్యేలు, అధికారుల చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా ఎంతమందిని ఎంపిక చేశారు? ఎంతమందికి చెక్కులు పంపిణీ చేయనున్నారు? అనే విషయంలో స్పష్టత లేదు. ఈ విషయమై సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరగా.. రూ.లక్ష ఆర్థికసాయానికి బడ్జెట్ రాలేదని చెప్పడం గమనార్హం. కాగా జిల్లా వ్యాప్తంగా వివిధ బీసీ కులవృత్తి, చేతివృత్తిదారులు సుమారు 23,000 మంది దరఖాస్తు చేసుకోగా.. ఎవరెవరికి ఆర్థికసాయం అందుతుందో స్పష్టత లేకపోవడంతో దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారు.

గుంతలమయంగా అంతర్ రాష్ట్ర రహదారి

నవతెలంగాణ-బోధన్



నాగన్‌పల్లి వద్ద పెద్ద పెద్ద గుంతలుగా మారిన రహదారి

బోధన్ సమీపంలో గల మర్రి మైసమ్మ ఆలయ ప్రాంతంలో, నాగన్‌పల్లి బ్రిడ్జి సమీపంలో నుంచి సాలూర వరకు గల అంతరాష్ట్ర రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి గుంతలలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో గుంతలు ఏర్పడక వాహనాలు అదుపు తప్పుతున్నాయని పలువురు వాహనదారులు పేర్కొన్నారు. అలాగే కొంతమంది వాహనదారులు అదుపుతప్పి కింద పడిన సందర్భాలు ఉన్నాయి. గుంతలతో ఉన్న రహదారిపై ప్రయాణంతో వాహనాలు చెడిపోతున్నాయని ద్విచక్ర వాహనదారులు అంటున్నారు. ఈ అంతరాష్ట్ర రహదారిపై నుంచి నిత్యం ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు, భారీ వాహనాలు యథేచ్ఛగా తిరుగుతుండడంతో రహదారి మరింతగా ధ్వంసమయ్యింది. అధికారులు స్పందించి రహదారులను మరమ్మతులు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

జీపీకి వేసిన తాళాన్ని తీసిన గ్రామస్తులు

- ఆర్డీఓ చెంతకు పోడు భూముల సమస్య

నవతెలంగాణ-ధర్పల్లి

రెండు రోజులుగా తమ పోడు భూముల సమస్య పరిష్కరించాలని కోరుతూ మండలంలోని డీబీ తండా వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం సైతం వేశారు. దీంతో నవతెలంగాణలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఎంపీడీఓ లక్ష్మణ్, పోలీసులు డీబీ తండాకు వస్తున్నట్లు సమాచారంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున పోగయ్యారు. అధికారులు ఎవరూ రాకపోవడంతో సర్పంచ్ కలుగ జేసుకొని 'పంచాయతీ కార్యాలయ తాళాన్ని తీయండి. మన సమస్యపై ఎక్కడికైనా వెళ్లాం. ముందుండి మాట్లాడేందుకు నేను సిద్ధంగా ఉన్నా.' అని నచ్చచెప్పడంతో శాంతించిన తండావాసులు తాళం తీసి అప్పటికప్పుడే తమకు జరిగిన అన్యాయాన్ని తెలిపేందుకు ఆర్డీఓ రవి వద్దకు వెళ్లారు. తాజా సమాచారం మేరకు నివేదికలో మరో 40 మంది వరకు బాధితుల పేర్లు కొత్త నివేదికలో అధికారులు చేర్చినట్లు లబ్దిదారుల్లోని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారందరికీ పట్టాలు వచ్చేవరకు పోరాడుతామని వారు స్పష్టం చేశారు.

సమస్యలతో సదువు..

నవతెలంగాణ-బోధన్



తరగతి గదిలో చేరిన వర్షపు నీరు

బోధన్ పట్టణంలోని రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమస్యల సదువుగా మారింది. ఈ పాఠశాలలోని ఓ తరగతి గదిలో వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు తరగతి గదిలో చేరి విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. అలాగే కిటికీ డోర్ సగం వరకు ఊడిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ తరగతి గదిలో 80 వరకు విద్యార్థులు ఉన్నారు. విద్యుత్ సమస్యతో ఉన్న రెండు ఫ్యాన్లు తిరగడం లేదు. దాంతో విద్యార్థులు గాలి రాక ఊపిరాడక సతమతమవుతున్నారు. ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 56 లక్షలతో పనులు చేపట్టడానికి ప్రతిపాదించిన ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. ముందుగా ప్రారంభించిన మరుగుదొడ్ల పనులు బిల్లులు రాక గుత్తేదారు చివరి దశలో పనులు నిలిపివేశారు. గదులు సరిపోక, సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

ఫోన్ అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సోమర్యాగడ్ తండాకు చెందినా పట్లోత్ గోవింద్ తన మొబైల్‌ను మే నెలలో ఎల్లారెడ్డి మార్కెట్‌లో పోగొట్టుకున్నాడు. దీంతో అతని మొబైల్‌ను సీఈఐర్ పోర్టల్ ద్వారా గుర్తుంచి శుక్రవారం అతని మొబైల్ ఫోన్ అతనికి అందజేసినట్టు ఎస్ఐ గణేష్ తెలిపారు.


సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎస్.భూమారెడ్డి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. దుమల మాధవరావు, మేక సుజాత, జేల్లా గంగామణి, కోనేరు రమేష్‌కు ఈ చెక్కులను అందజేసినట్టు తెలిపారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-దోమకొండ



మండల కేంద్రంలోని పాత ఐకేపీ కార్యాలయం వద్ద మహిళలకు మొక్కలను సర్పంచ్ అంజలి, ఎంపీపీ కానుగంటి శారదనాగరాజు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పతి ఇంటికి మూడు మొక్కలు చొప్పున పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, షమ్మీ, రమేష్, రామకష్ణ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు సోమయ్యప్ప సన్మానం

- టికెట్ కోసమేనా ?

నవతెలంగాణ-మద్నూర్



సీఎం కేసీఆర్‌ను సన్మానిస్తున్న సోమయప్ప

బిచ్కుంద మండల కేంద్రంలోని అప్ప గారి మఠాధిపతి సోమయ్యప్ప జుక్కల్ నియోజకవర్గం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికల్లో పోటీ చేయడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ నియోజకవర్గంలో మొదలైంది. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి సన్మానించడం దీనికి మరింత బలం చేకూరుస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రాహ్మణుల కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం, ముఖ్యమంత్రి చేత భూమిపూజ చేపట్టడం ఆ కార్యక్రమానికి ఎందరో పీఠాధిపతులు హాజరైనప్పటికీ బిచ్కుంద మఠాధిపతి సోమయ్య అప్ప ముందుండి ముఖ్యమంత్రి చేత పూజలు జరిపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. దీంతో జుక్కల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సోమయ్యప్పకు టిక్కెట్టు కాయంగా కనిపిస్తుందని నియోజకవర్గ ప్రజలు జోరుగా చర్చలు వినిపిస్తున్నాయి. ఇది ఎంతవరకు నిజమనేది అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ప్రకటన చేసేవరకూ వేచి చూడాల్సిందే.

విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో నలంద విద్యానికేతన్ పాఠశాలలో నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు చదివిన రాఘవపల్లి సంపత్ కుమార్, చాకలి శ్రావణ్ ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు పొందిన సందర్భంగా విద్యార్థులను సొసైటీ చైర్మన్, నలంద విద్యానికేతన్ ప్రైమరీ పాఠశాల సెక్రటరీ కరెస్పాండెంట్ మర్రి సదాశివరెడ్డి ప్రశంసించి శాలువాతో శుక్రవారం సన్మానించారు. విద్యార్థులు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్థానిక ఆదర్శ పాఠశాల పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీలో సీటు పొందడం చాలా గొప్ప విషయమని అన్నారు. గ్రామంలో పాఠశాల విద్య చదువుతున్న వారు ఈ విధంగా కష్టపడి మంచి మార్కులు సంపాదించి ట్రిబుల్ ఐటీలో వారికి నచ్చిన కోర్సుల్లో సీటు సంపాదించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంకరి విఠల్, చక్రధర్‌గౌడ్, పైడి చిన్నయ్య, చిన్న స్వామిగౌడ్, ఉప్పల గణేష్, తిరుపతి రమేష్, పయ్యావుల గంగాధర్, తిరుమల నితీన్‌గౌడ్, గాండ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆచన్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి కాలనీలో గ్రీన్ లాండ్స్ కమ్యూనిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన వెల్‌నెస్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని చేపట్టారు. బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. కాలనీలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలు అజాగ్రత్తగా నడపొద్దు : ఎస్ఐ

నవతెలంగాణ-వర్ని

ఆటో డ్రైవర్లు డ్రైవింగ్‌లో అజాగ్రత్తగా నడుపవద్దని ఎస్ఐ ఆనంద్ సాగర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లతో మై ఆటో మై సెఫ్టి ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో ఎక్కువ మందిని పరిమితి మించి ఎక్కించుకోవద్దని, అతివేగంగా నడుపవద్దని సూచించారు. సిగ్నల్ వద్ద ఆగిపోవాలన్నారు. గ్రీన్ పడ్డ తరువాత మాత్రమే వెళ్లాలని, డ్రైవింగ్ లైసెన్స్, డ్రెస్‌కోడ్, వాహనపత్రాలు ఎప్పుడు దగ్గర ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

19న ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోధన్ శాసనసభ సభ్యులు మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జులై 19వ తేదీన గురువారం బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-బోధన్‌టౌన్

ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్ బోధన్ పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోని ఎంపీసీ, బైపీసీ లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు శనివారం స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ ఏడాది టెన్త్ ఉత్తీర్ణులై, ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో రేపు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

బిర్మల్ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బిర్మల్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను తండా సర్పంచ్ గోతి దర్బార్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తాండ ఉప సర్పంచ్ సీతారాం నాయక్, నాయకులు సంతోష్, మోతీరాం సురేష్, తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-లింగంపేట్

భూ తగాదాలతో చెరువులో దూకి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన మండలంలోని ఎక్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఎక్కపల్లి గ్రామానికి చెందిన ఈరన్న సాయిలు (26) అనే వ్యక్తి భార్య లావణ్య ఈనెల 12న పరమళ్ళ గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ భార్య భర్తల మధ్య పొలానికి సంబంధించిన పట్టాపాస్ పుస్తకం విషయంలో గొడవ జరిగింది. ఈ విషయంలో బామ్మర్ది రాజేష్, వదిన కిష్టవ్వ, నక్క సాయిలుతో పాటు భార్య లావణ్య సాయిలును కొట్టారు. అదే రోజు సాయిలు తన ఇంటికి వచ్చాడు. గురువారం కుల పెద్ద అయిన ఎల్లన్న, ఎల్లయ్యకు తన బాధను వివరించారు. అదే రోజు సాయంత్రం తీవ్ర మనస్థాపానికి గురై గ్రామ సమీపంలోని పటేల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తన చిన్న కొడుకు మతికి కారణమైన నలుగురుపై చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పెండింగ్‌లో ఉన్న రూ.4500 కోట్లు విడుదల చేయాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పెండింగ్‌లో ఉన్న 4500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఎన్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ గాంధీ చౌరస్తాలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటలు కరెంట్‌ను అందిస్తుంటే, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందనడం సిగ్గుచేటని అన్నారు. రేవంత్‌రెడ్డి తీరుకు నిరసనగా రాస్తారోకో నిర్వహించి నిరసన చేపట్టినట్టు వివరించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఐరేని నరసయ్య, ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, గజవాడ శ్రీకాంత్ కుంచాల శేఖర్, నర్సారెడ్డి, రాజిరెడ్డి, కిషన్ రెడ్డి, బొమ్మరి శ్రీనివాస్, బుర్రి రవి, గంగయ్య, పోచయ్య, సంజీవరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16వ రోజుకు రైతుల నిరాహార దీక్ష

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ నిరాహార దీక్షలో రెడ్డి కా సంఘం నాయకులు గాండ్ల సాయన్న, చుంచు సాయిరెడ్డి, డి.పోశెట్టి, శీలం రాజు, భూరం సంజీవ్, చిక్కెళ్ళ గంగారాం, రాజు, రవి, చుంచులింగం, సిపాయి సాయిలు, సింగ అబ్బయ్య, దేశ్‌పేట్ పోశెట్టి పాల్గొన్నారు.

వర్షానికి కూలిన సర్పంచ్ ఇల్లు



నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని మోకన్ పల్లి గ్రామ సర్పంచ్ రొడ్డ సుధాకర్ ఇల్లు గురువారం రాత్రి కూలిపోయింది. రెండు రోజులుగా వర్షం కురుస్తుండడంతో కూన పెంకుల ఇల్లు తడిసి రాత్రిపూట కూలిపోవడంతో ఉదయం సర్పంచ్ రొడ్డ సుధాకర్ రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. నిరుపేద దళిత సర్పంచ్ ఇల్లు కూలిన సమాచారం రెవెన్యూ సిబ్బందికి తెలిపినా కనీసం వచ్చి విచారణ చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సర్పంచ్ సమస్యని పట్టించుకోకుంటే అధికారులు సామాన్యులకు ఎలా న్యాయం చేస్తారని అధికారుల తీరును ఈ సందర్భంగా ప్రశ్నించారు.

నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బోనాలు

నవతెలంగాణ-నందిపేట్



మండలకేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శుక్రవారం బోనాల ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారు, పోతరాజు వేషాధారణలో సంస్కృతి సాంప్రదాయాలు తెలిసేలా ప్రదర్శించడం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో నియో లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ అరుణ్ ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్, అఖిల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి

- జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి రమేష్‌బాబు

నవతెలంగాణ-విలేకరులు

మోపాల్:ఎంపిడిఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మద్దతు తెలిపి మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూటికి 90 శాతం పైగా గ్రామపంచాయతీ కార్మికులుగా దళితులు గిరిజనులు బలహీన వర్గాలకు చెందిన వారే విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వారి సమస్యలపట్ల అధికార ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటం సరైనది కాదని తెలిపారు. ఒకవైపు దళిత వర్గాలను ఉద్ధరించటానికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం గామపంచాయతీ కార్మికులు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించక పోవడం ప్రభుత్వం యొక్క వైఖరి స్పష్ట చేస్తుందని అన్నారు. సమాజంలో ఎవరూ చేయలేని పనులను గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తూ ఉంటే సన్మానాలతో సరిపెట్టుకోవటం సరైంది కాదని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని, దానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ధర్మానంద్, మండల నాయకులు శ్రీనివాస్, మైపాల్ భూలక్ష్మి, రాజమణి, పోశెట్టి, అరుణ్ పాల్గొన్నారు.



మోపాల్ : సమ్మెలో కూర్చున్న జీపీ కార్మికులు, నాయకులు



ఆర్మూర్‌లో..

నిజామాబాద్‌సిటీ :గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని, సమ్మెకు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మద్దతు తెలియజేస్తుందని జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డివిజన్ కార్యదర్శి వేల్పూర్ భూమయ్య అన్నారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లీలోగల నీలం రామచంద్రయ్య భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మె తో పారిశుధ్య పనులు నిలిచిపోయాయని , గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 19500 వేతనం ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని తీసేయాలని అన్నారు. కార్మికులు ఉంటేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, అలాంటి వారికి కనీసం పనికి తగిన వేతనం ఇవ్వకపోవడం చాలా బాధాకరమని, ఎమ్మెల్యేల జీతాలు పెంచుకున్నట్టే కార్మికుల జీతాలు పెంచాలని అన్నారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు నీలం సాయిబాబా, ఎర్రన్న, చిన్నాన్న, వనమల సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్:పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టి తొమ్మిది రోజులు గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని వెంటనే జేఏసీతో చర్చలు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బి సూర్య శివాజీ, సీఐటీయూ మండల కార్యదర్శి కూతాడి ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రలో గల ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరి వేతనాలు 11వ పిఆర్సి జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు 15600, కారోబార్, బిల్ కలెక్టర్, డ్రైవర్లకు 19500 రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికులను ఒత్తిడి చేయడం మానుకొని జేఏసీతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ధర్నాలో ఐఎఫ్టియు, సీఐటీయూ, నాయకులు భూలక్ష్మి, రాజు, గంగు, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

- 30 తులాల బంగారం, 35 తులాల వెండి
- 10 లక్షల నగదు అపహరణ
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి పోలీస్టేషన్ పరిధిలోని ఘన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధి ఇస్లాంపూర కాలనీలో గురువారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. అమ్జాద్ హుస్సేన్ ఆయన భార్య గరీబున్నిసాబేగం కరీంనగర్‌లో ఉన్న అత్తమ్మ ఆరోగ్యం బాగా లేకపోవటంతో వారిని చూసేందుకు ఇటీవల వెళ్లారు. వారి కుమారుడు అర్షద్, కూతురు అర్జిన్ ఫాతిమా వారి అక్క భవ ఉంటున్న అదేకాలనీలో ఇంట్లో రాత్రి పడుకున్నారు. అర్ధరాత్రి రెండుగంటల సమయంలో తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 30 తులాల బంగారం, 35 తులాల వెండితోపాటు 10 లక్షల రూపాయల నగదును దోచుకెళ్లారు. ఉదయం 8 గంటల సమయంలో ఇంటికి వచ్చిన అర్షద్, అర్జిన్ ఫాతిమా ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్న విషయాన్ని గమనించి కరీంనగర్ లో ఉన్న తల్లి తండ్రులకు సమాచారమందించారు. వారు వెంటనే పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలానికి సీఐ కృష్ణ, ఎస్సై కచ్చకాయల గణేష్ లు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని ఏసీపీ కిరణ్ కుమార్ కు సమాచారం ఇవ్వగా ఏసీపీ అక్కడికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును, బాధితులను అడిగి తెలుసుకున్నారు. వేలిముద్రలను క్లూస్ టీం సిబ్బంది ని రప్పించి సేకరించారు. ఇంటికి ఎదురుగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దొంగల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సేకరించారు. రాత్రి 2 గంటల సమయంలో ఒక వ్యక్తి వెనుకకు బ్యాగ్ వేసుకుని నడుచుకుంటూ వచ్చి ఇంటి లోపలికి వెళ్లినట్లు సీసీ ఫుటేజీలో రికార్డైనట్లు గుర్తించారు. దొంగతనం జరిగిన తర్వాత ఆ వ్యక్తి అదే రోడ్డు వెంబడి వెళ్లిపోయినట్లు కనబడుతుంది. దోచుక్ను సొత్తు విలువ 30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. బాధితులు ఇస్లాంపూరకు చేరుకుని డిచ్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దళిత బంధులో మాలలకు 50 శాతం ప్రాధాన్యత ఇవ్వాలి

- పట్టణంలో మాలల మహాధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్

దళిత బంధులో మాల కుటుంబాలకు 50 శాతం ప్రాధాన్యత ఇవ్వాలని, నియోజకవర్గ అధ్యక్షులు దేగాం ప్రమోద్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాధనలో మాలలు మొదటి నుండి ఉద్యమంలో కీలక పాత్ర పోషించినారని ధూమ్ దాం, మిలీనియం మార్చ్, నిరాహార దీక్షలు తదితర కార్యక్రమాలలో మాలల పాత్ర కీలకమైందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మాలలకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత లేదని, దళిత బంధులో నియోజకవర్గంలో మాలలకు ప్రాధాన్యత కల్పించి 50 శాతం అర్హులైన వారికి సముచిత స్థానం చేసి న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే తండాల అభివృద్ధి :ఎంపీపీ

నవతెలంగాణ-ధర్పల్లి

కేసీఆర్ హయాంలోనే తండాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని ఇందిరానగర్ తండా పంచాయతీ పరిధిలోని గుడి తండాలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం వచ్చాకే తండాలు అభివృద్ధి చెందాయని, వారికి స్వయం పాలనదిశగా తండాలను పంచాయతీలుగా మార్చి, తాగు, సాగు నీటి సౌకర్యం కల్పించి తండాలకు అర్ధరాత్రి చేరుకునే విధానంగా రహదారులను అభివృద్ధిలోకి తెచ్చిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. రోడ్డుకు నిధులు అందించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పిటిసి జగన్ మోహన్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుగులోత్ స్వామి, రేకులపల్లి సర్పంచ్ రాజేందర్,మైలారం సర్పంచ్ కుర్రోళ్ళ రమేష్,ఇంద్రనగర్ తండా ఉప సర్పంచ్ నరేందర్, డైరెక్టర్ నౌసి, తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో మొక్కలు నాటేందుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మొక్కలు నాటేందుకు శుక్రవారం సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో స్థల పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఐటిఐ కళాశాల వద్ద 75 మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం కళాశాల ఆవరణలో మొక్కలు పెట్టడానికి అనువైన స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. 75 మొక్కలు నాటేందుకు వీలుగా ఉపాధి కూలీలతో గుంతలు సిద్ధం చేయించాలని ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. అంతకుముందు కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంపై ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలతో సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. అనంతరం అశోక్ కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, వార్డు సభ్యులు సాగర్, శ్యామ్, సీనియర్ మెట్ రాజు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్‌వెళ్లిన వారిపై సర్వే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్ళిన వారి వివరాలను సేకరించినందుకు శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో గల్ఫ్‌సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అంగన్వాడీ టీచర్లు, మహిళ సంఘాల సీఏలు, ఆశావర్కర్లు ఇంటింటికి వెళ్లి గల్ఫ్‌కు వెళ్లిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఏ దేశం వెళ్లాడు? ఎంత కాలం అవుతుంది? తదితర వివరాలను ఇంటి సభ్యులను అడిగి నమోదు చేసుకుంటున్నారు. అయితే సర్వే కోసం ఇంటికి వచ్చిన వారిని ఎందుకోసం ఈ సర్వే అని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తే తమకు తెలియదని, అధికారుల సూచనలు మేరకు సర్వే చేస్తున్నట్లు సర్వే చేస్తున్న సభ్యులు చెప్తున్నట్లు తెలిసింది. గల్ఫ్ సర్వే ఎందుకో తెలియక విదేశాలకు వెళ్లిన వారి కుటుంబ సభ్యులు అయోమయానికి గురవుతున్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన చేర్యాల రాము అనారోగ్యంతో ఉండగా ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి సహకారంతో నిమ్స్ హాస్పిటల్‌లో 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆశాపురం శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, అంజా గడ్ తదితరులు పాల్గొన్నారు.

హసకొత్తూర్‌లో హరితహారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో బాగంగా శుక్రవారం చెరువు గట్టుపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి కూలీలతో గుంతలు తీయించి ఈతచెట్లు, సీతాఫల్, చింత చెట్లను నాటించినట్లు ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్ తెలిపారు. ప్రజలు కూడా హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు సహకరించాలని, మొక్కలకు నష్టం కలిగిస్తే గ్రామపంచాయతీ ద్వారా జరిమానాలు విధిస్తామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, పాపయ్య, గంగారం, రాజన్న, లింగన్న ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-వేల్పూర్

మండలకేంద్రంలోని పలువురి కుటుంబాలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అనంతరం లక్కోర, అమీనాపూర్ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ ఇర్మాగంగామణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న మంత్రి

గూండా రాజకీయాల ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో తొలగించాలి

నవతెలంగా-ఆర్మూర్

గుండా రాజకీయాల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో తొలగించాలని బిజెపి అసెంబ్లీ నాయకులు పైడి రాకేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..రాబోయే ఎన్నికలలో ఆర్మూర్ అసెంబ్లీలో, తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అ న్నారు. ఈ రాష్ట్రంలో అవినీతి-అక్రమాలు, భూకబ్జాలు, గుండా రాజకీయాల ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పీకేసీ భారతీయ జనతా పార్టీని తెలంగాణలో అధికారం తీసుకురావడానికై ప్రతీ కార్యకర్త పని చేయాలని తెలిపారు. ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకోకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు ద్యాగ ఉదయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోల్కం వేణు, గోవింద్‌పేట్ సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, పట్టణ కార్యదర్శులు పులి యుగంధర్, గుగులోత్ తిరుపతి నాయక్, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను డీఫాల్టర్లుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడం సిగ్గుచేటు
- కాంగ్రెస్‌నాయకులు

నవతెలంగాణ-విలేకరులు

మోర్తాడ్:లక్ష రుణమాఫీ హామీని నమ్మి అధికారమిచ్చిన మాఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులలో డిఫాల్టర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొంటూ మాట్లాడారు. ఒకపక్క రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ అంటూ 10 గంటలు సైతం అందించడంలేదన్నారు. రైతులకు సంక్షేమాలు అందిస్తున్నామంటూ ప్రచారాలే తప్ప అమలులో విఫలమయ్యారని తెలిపారు. ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ఇస్తుందనుకున్న రైతులకు వడ్డీ భారం తోబాటు బ్యాంకులలో డిఫాల్టర్లుగా మిగిల్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం దని అన్నారు. ఉచిత కరెంటు పేరుతో రైతులకు 10 గంటలే ఇస్తున్నప్పటికీ ఏసిడి బిల్లు పేరుతో వేలాది రూపాయలు పంపిస్తున్న ఘనత అధికార పార్టీదేనని అన్నారు. రైతులకు ఉచిత సేవలపై బహిరంగ చర్చకు రావాలని అన్నారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పనిముట్లు, వ్యవసాయ గత పాలకులు ఇచ్చిన ఉచిత పనిముట్లను ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సహకార సంఘంలో వడ్డీ రిబేట్ ఎందుకు బందు చేశారని, రైతులకు వడ్డీ పై వచ్చే రిబేట్ ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులనుండి 10 కిలోల చొప్పున తరుగుతో అధికార పార్టీ నేతలు దోచుకుని తినడం రైతులకు తెలుసునని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండల అధ్యక్షులు రాములు, రవి, దేవారెడ్డి, ముత్యంరెడ్డి, మురళి, మహిపాల్, గోపి, నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్ :పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి అమెరికాలో విద్యుత్ విషయంలో మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ పార్టీ వక్రీకరించిందని కాంగ్రెస్ కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత కరెంటుపై తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. ఆనాటి అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తుత సీఎం కేసీఆర్ ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీనేనన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన నిలబడి ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

ఆర్మూర్ :రైతులకు ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలను వక్రీకరించి అబద్దాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా్లడుతూ.. ఎమ్మెల్యే, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు ఒకసారి వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రేవంత్ రెండి 8 గంటల ఉచిత విద్యుత్ అన్నారు తప్పితే మూడు గంటలు అనలేదని, అసలు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, రానున్న రోజుల్లో 24 గంటలు నాణ్యామైన ఉచిత విద్యుత్ ఇస్తుంది అని అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్తున్న విధంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వటం లేదని దీనిపై ఎమ్మెల్యే చర్చకు సిద్ధమా.. అని ప్రశ్నించారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఉన్న సబ్ స్టేషన్ల యొక్క లాగ్ బుక్కలు తీసుకోని ఎమ్మెల్యే చర్చకు రావాలని, అవి చుస్తే వారికే అర్థం అవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నట్లు నిరూపిస్తే రానున్న ఎన్నికల్లో త పార్టీ తరపున అభ్యర్థిని పెట్టబోమని, ఒక వేళ నిరూపించకపోతే రానున్న ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకోవాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తనపై పోటి చేయాలని జీవన్‌రెడ్డి సవాల్ విసిరారని, నీ పై పోటీ చేయటానికి రేవంత్ రెడ్డి అవసరం లేదని, నాలాంటి సామాన్య కార్యకర్తలు చాలు అని, వారే చిత్తుగా ఒడిస్తారని అన్నారు. పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు రైతులు వరి ధన్యం కొనుగోలుకు వాళ్ళ వరి ధాన్యం తడిసినప్పుడు, రైస్ మిల్లర్లు కడతాతో దోపిడీ చేసి నప్పుడు ఎక్కడికి పోయారని అన్నారు. రైతులకు నష్టం చేస్తూ రైతు ప్రభుత్వం అని చెప్పుకోడానికి సిగ్గు పడాలి అని అన్నారు. ఎకరాకు 5000 ఇచ్చి 10 వేలు వారికి నష్టం చేస్తున్నారని అన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉన్నారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. సమావేశంలో నాయకులు మీర్ మాజీద్, జిమ్మి రవి, బట్టు శంకర్, మీసాల రవి, బాలకిషన్, హబీబ్, పాష పాల్గొన్నారు.



మోర్తాడ్ : మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి



మాక్లూర్ :సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకుల

మాక్లూర్:రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలని మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైదుతకు మూడు గంటల విద్యుత్ చాలు అన్నాడని ఎమ్మెల్యేలు, మంత్రులు ధర్నాలు చేస్తూ కాంగ్రెస్‌పై బురద చల్లాలని ప్రయత్నిస్తే ప్రజలు నమ్మరని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి మొదటి సంతకం రైతులకు ఉచిత విద్యుత్‌పైన చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, మాజీ మండల అధ్యక్షులు వెంకటీఎంటేశ్వర్ రావు, రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ లచ్చన్న, భుమన్న, జాఫర్, యూత్ అధ్యక్షులు రాజానాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివసేన రెడ్డికి ఘన స్వాగతం

నవతెలగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని నాగపూర్ గేట్ జాతీయ రహదారి 44 నుండి నగరంలోని రాజరజేంద్ర చౌరస్తా వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి కి మాజీ ఎమ్మెల్సీ నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టర్ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా చేరుకున్నారు. కార్యక్రమంలో రూరల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పగంగా రెడ్డి, మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ- నవీపేట్

నవీపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి శనివారం స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాగలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాత నారాయణ కళాశాల వినాయక్ నగర్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించి అర్హులైన వారికి స్పాట్ అడ్మిషన్ చేస్తారని తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ టి సి, కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రాలతో రావాలని అన్నారు. పూర్తి వివరాలకు 7995010657 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య ప్రధాన కార్యదర్శి ఆర్. రాజన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోడిగుడ్లు ధరలు ఇతరత్రా వంట సామాగ్రి ధరలు పెరిగిన దృష్ట్యా వాటి పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి ఇచ్చే బిల్లులు పెరిగే విధంగా చూడాలని తెలిపారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు వేల రూపాయల వేతనం ఇస్తామని ప్రకటించి ఇప్పటికి కూడా ఆ జీవోను అమలు చేయకపోవడం శోచనీయమని వారు పేర్కొన్నారు.

చైన్ స్నాచర్ పట్టివేత

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

చైన్‌స్నాచర్‌ను పట్టుకున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. నిజామాబాద్‌లోని హౌసింగ్ బోర్డ్ కాలనికి చెందిన పోల లక్ష్మీ చైన్‌ను స్నాచింగ్ చేసిన వ్యక్తిని పట్టుకొని విచారించగా మాక్లూర్‌కు చెందిన ప్రభునాథ్‌గా గుర్తించినట్లు చెప్పారు. నేరాన్ని ఒప్పుకోగా శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. సౌత్ రూరల్ సీఐ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ



నవతెలంగాణ-ధర్పల్లి

దర్పల్లి సీఐ కార్యాలయాన్ని, పోలీస్ స్టేషన్‌ను నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచ్చేది ఎన్నికల సమయం అయినందున గ్రామాల్లో ఎలాంటి అలజడులు జరగకుండా, ముందు జాగ్రత్త చర్యలు చెప్పట్టాలని సూచించినట్లు ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. ఈసందర్భంగా గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని సూచించారు. నేరాల సంఖ్యను తగ్గించేందుకు కృషి చెయ్యాలని సూచించినట్లు తెలిపారు. సిబ్బంది పనితీరు. వారి స్థితిగతులు తెలుసుకొని అనంతరం రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిపారు.

మన ఊరు మనబడి గదుల నిర్మాణం పరిశీలించిన అదనపు కలెక్టర్



పనులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కింద నిర్మాణం పనులను జిల్లా అదన కలెక్టర్ చిత్ర మిశ్రా శుక్రవారం పరిశీలించారు. విరాళాలతో అదనపు గదుల నిర్మాణం చేపట్టిన పైపుల రాజిరెడ్డిని అభినందించారు. అదనపు గదులను, కిచెన్ షెడ్ను, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. మన ఊరు మనబడి కింద 39 లక్షల త్వరగా మంజూరు చేయాలని, జాతీయ ఉపాధి హామీ కింద 19 లక్షల రూపాయలు త్వరగా మంజూరు చేయాలని సర్పంచ్ చంద్రకళ బాలకిషన్ ,పైపుల రాజిరెడ్డి, ఎంపిటిసి రూపాల గంగారెడ్డి విన్నవించారు. కలెక్టర్ చిత్రా మిశ్రా సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి త్వరగా మంజూరు చేయు విధంగా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి ,పైపుల రాజిరెడ్డి, ఎంపీడీవో నటరాజ్, ఎంఈఓ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అపరిశుభ్రమైన నీటిని పారపోయాలి

- ఏఎన్ఎంలు శాంత, శైలజ

నవతెలంగాణ-ఎడపల్లి

వర్షాకాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఇండ్లల్లో గల అపరిశుభ్రమైన నీటిని పారపోయాలని ఏఎన్ఎంలు శాంత, శైలజ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కుర్నాపల్లి ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎంలు అవగాహన కల్పించారు. కుండలు, బిందెలలో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. అవసరమైతే కుండీలను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే వైద్యుల లక్ష్యమన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు.

ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో ఆరో వార్డు గాంధీనగర్‌కు చెందిన బీజేపీ నాయకులు సంజీవులు, పెద్దింటి సాయిలు జంగం గంగారం, లింగమయ్య, నారాయణ మహిళలు యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై వారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్, లింబేష్, ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌కు సమస్యలు తెలియవు

- పోడు పట్టాలు పంపిణీ చేసిన ఘనత బీఆర్ఎస్‌దే
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-సదాశివనగర్/ఎల్లారెడ్డి

ఢిల్లీలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ సమస్యలు ఏం తెలుసని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని మర్కల్ స్టేజివద్ద గల అశోక్ గార్డెన్‌లో పోడు భూమి పట్టాలను పంపిణీ చేశారు. మండలంలోని సజ్జానాయక్ తండా 126, పూర్యనాయక్ తండా 107, యాచారం 54, రాంసింగ్ నాయక్ తండా 58, లక్ష్మీ నాయక్ 120, వజ్జపల్లి తండా 9, ఉత్నూర్ 1, మొత్తం 475 మంది లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అలాగే 44 కల్యాణలక్ష్మీ చెక్కులు, 7 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏండ్లలో చేయని అభివృద్ధి 9 సంవత్సరాలలో చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని, ఈ ఘనత కేసీఆర్‌దేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గైని అనుసూయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జూకంటి సంగారెడ్డి, జడ్పీటీసీ, కమిలి నర్సింలు, రైతుబంధు అధ్యక్షుడు ఎలేటి భూంరెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకులు శీనునాయక్, సురేందర్ నాయక్, శంకర్ నాయక్, ఆర్డీవో శ్రీనివాస్, గిరిజన శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు గైని నాగేశ్వర్, అన్మోల్ల రాజయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



పోడు భూమి పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఉద్యోగ భద్రత కల్పించాలి..

ఎల్లారెడ్డి : ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండలంలోని ఫీల్డ్ అసిటెంట్‌లు ఎమ్మెల్యేకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 7651 ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 17 సంవత్సరాలుగా ఉపాధి కూలీలకు అందుబాటులో ఉంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నామని, రూ.9800 వేతనాలతో కుటుంబాలను పోషించలేమని వేతనం రూ.24000లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్, రాములు, లక్ష్మణ్, సాయిలు, జీవన్, ప్రసాద్, సిద్దిరాములు, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన రాములు రూ.5,116 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ సిద్దరాములుకు శుక్రవారం అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి సహకరించిన రాములను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, రాజురెడ్డి, భీమ్‌రెడ్డి, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ బలరాం, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మమ్మాయి నాగరాజ్ మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను ఆదేశించారు. బోరు నుంచి నేరుగా పట్టుకున్న నీటితో వంట చేయాలని ఆయన సూచించారు. వంట గదిలో వంట సామన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. తాజా కూరగాయలతో వంటలు చేయాలని ఆయన ఏజెన్సీని ఆదేశించారు.

చంద్రయాన్-3 ప్రయోగం వీక్షించిన విద్యార్థులు



ప్రయోగాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వం అందించిన డిజిటల్ టీవీలో ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం వీక్షించారు. 25 గంటల కౌంట్‌డౌన్ తర్వాత ఎంఎల్వీ -3 ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకొని దృశ్యాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు వీక్షించారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈనెల 15వ తేదీ శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణ గుప్త తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూనివర్సిటీ అధ్యాపకులను రెగ్యులర్ చేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు యాలాద్రి, నరసయ్య, రమాదేవి, సునీత, వైశాలి, నిరంజన్, శ్రీకాంత్, సరిత, శ్రీమాతా, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నిర్వాహకుల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుల సమ్మె నోటీసును మండల విద్యా వనరుల అధికారి కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పాపయ్య, కంప్యూటర్ ఆపరేటర్ వైద్య సంపత్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ జిల్లా కమిటీ అధ్యక్షులు కిష్టాగౌడ్ మాట్లాడుతూ.. గత ఐదారు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పెంచిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న కోడిగుడ్లు ప్రభుత్వమే అందజేయాలని, కొత్త మెనూ ప్రకారం పిల్లలకు స్లాబ్ రేట్ పెంచాలని, వంట పాత్రలు, మౌలిక వసతులు కల్పించాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలని, కాటన్ యూనిఫాం, సామాజిక భద్రత, ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని తెలిపారు. అంతకుముందు ఎంఈఓ కార్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశం, సత్తయ్య, రామస్వామి, భూలక్ష్మి వనజ తదితరులు పాల్గొన్నారు.



వినతి అందజేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్ పాపయ్య

మొక్కజొన్న పంటను పరిశీలన

నవతెలంగాణ-గాంధారి

గాంధారి పరిధిలోని పంట పొలాలను ఎల్లారెడ్డి వ్యవసాయ సహాయ సంచాలకులు రత్న శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం మొక్కజొన్న పంటలో భాస్వరం లోపం వున్నట్లు గుర్తించామని, దీని నివారణకు ఎన్‌పీకే పోషకాలు గల 28.28.0 లేదా 19.19.19లను ఎకరానికి ఒక కేజీ పిచికారీ చేసి నివారించుకోవాలని సూచించారు. అలాగే మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎమ్మామెక్టిన్ బెంజోఏట్ 80-100 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసి నివారించవచ్చునని తెలిపారు. అదే విధంగా గాంధారి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులతో రైతుబీమాపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిత, కరునేశ్వర్, షోయబ్ అహ్మద్, దీక్షిత్, హారతి, విఘ్నేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న సంచాలకులు రత్న

నులిపురుగుల దినోత్సవంపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బందితోపాటు, ఆశావర్కర్లకు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహనా సదస్సును ఏర్పాటు డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరాల పైబడి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్రను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. భోజనం చేసిన తర్వాత ఉపాధ్యాయుల సమక్షంలో ఈ మాత్రలను అందించాలన్నారు. పిల్లలలో ఉన్న రక్తహీనతను నివారించడంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తమ గ్రామాలలోకి వెళ్లి అంగన్వాడీ చిన్నారులతో పాటు పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో ఈ నెల 20న మాత్రలను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా ఎవరైతే తమ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయలేదో వారిని గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని ఆయన అన్నారు. ఆగస్టు 7 నుంచి 12 వరకు మొదటి రౌండ్, సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు రెండవ రౌండ్, అక్టోబర్ 9 నుంచి 14 వరకు మూడో రౌండు టీకాలు వేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, శ్రావణ్ కుమార్, పీహెచ్ఎన్ రాణి, సూపర్వైజర్ మాలంబి, ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మదన్‌మోహన్‌ను విమర్శిస్తే ఊరుకోబోం

నవతెలంగాణ-లింగంపేట్

సొసైటీ నిధుల దుర్వినియోగంపై టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మదన్మోహన్ లింగంపేట్ సొసైటీ ముందు రైతులు పక్షాన ధర్నా చేస్తే బీఆర్ఎస్ మండల నాయకులు విమర్శించడం సిగ్గుచేటని, మదన్‌మోహన్‌ను విమర్శిస్తే ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమయంలో వారు మాట్లాడారు. ప్రజల్లో మదన్మోహన్‌కు రోజురోజుకు సానుభూతి పెరుగుతుందన్నారు. ఆయన కరోనా కష్టకాలంలో ఎన్నో కార్యక్రమాలు చేసి పేదలకు అండగా నిలిచాడని అన్నారు. ప్రతిరోజు ప్రజల్లో ఉండే నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. హద్దు మీరి మాట్లాడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. మదన్‌మోహన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు పేదల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో నారగౌడ్, జోనాల రాజు, రఫియోద్దీన్, సాజిత్, ఇర్ఫాన్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

పత్తి పంటలో రసం పీల్చే పురుగు

- జాగ్రత్తలు పాటించాలి
- హంగర్గ క్లస్టర్ ఏఈవో విశాల్‌గౌడ్



పంటను పరిశీలిస్తున్న ఏఈవో

నవతెలంగాణ-జుక్కల్

పత్తి పంటలో రసం పీల్చే పురుగు ఆశిస్తుందని రైతులు పంట సంరక్షణలో జాగ్రత్తలు చేపట్టాలని హంగర్గ క్లస్టర్ ఏఈవో విశాల్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హంగర్గ క్లస్టర్ పరిధిలోని చండేగాం గ్రామంలోని పత్తి రైతులు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశాలు ఉన్నందున అసిఫేట్, ఇమిడాక్లోపిడ్ రసాయన మందులు తగు మోతాదులో పిచికారీ చేసి పత్తి పంటను కాపాడుకోవాలని సూచించారు. పరిశీలనలో ఏఈవో, రాందాస్, ఇంగిలే సంజీవ్, లక్ష్మన్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో దూపల్లి ఎంపిక



మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా 15 గ్రామపంచాయతీలను ప్రభుత్వం ఎంపిక చేయగా మండలంలోని దూపల్లి గ్రామం సైతం ఎంపికైంది. కాగా శుక్రవారం సర్పంచ్ శనిగరం సాయి రెడ్డి అధ్యక్షతన గ్రామ పాలకవర్గ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్‌బీఎం కోఆర్డినేటర్ రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ అభివృద్ధి గురించి వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు పల్లెప్రగతి అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టిన పనుల గురించి సంబంధిత అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, పీఆర్టీయూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, ఏపీవో రమణ, సీసీ భాస్కర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల కట్ట వాగుపై చెక్ డ్యాం ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

రిలయన్స్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో ఎడ్ల కట్ట వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను సర్పంచ్ స్వామి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ రంజిత్ మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు టమాటా, మిర్చి, వంకాయ, ఆకుకూరలలో కత్తెర పురుగు నివారణ, మొక్కజొన్నలో పొడవైన ముళ్ళ గడ్డి మొక్కల నివారణ చర్యలు గురించి, వరి పొలంలో అధిక దిగుబడి కొరకు పాటించాల్సిన పద్ధతుల గురించి రైతులకు వివరించారు. రైతులు అందరూ సేంద్రియ ఎరువుల వాడకం, సుస్థిర వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని దానితో రైతులు ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు మంద నాగరాజు, మల్లేష్, ఫెసిలిటేటర్ భూపతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



డ్యామ్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వామి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్

సాలూ ర మండలం సాలూర, ఖాజాపూర్, మందర్న గ్రామాలకు చెందిన లబ్దిదారులకు శుక్రవారం బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి ముఖ్య మంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుద్దె సావిత్రి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం కోసం ఎమ్మెల్యే ఎండీ.షకీల్ ఆమేర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మాజీ మండల కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, సర్పంచ్‌లు నాగయ్య, గంగాధర్, మందర్నా గ్రామస్తులు సుధాకర్ పటేల్, సుభాష్ పటేల్, ముప్పరి లక్ష్మణ్, శెట్టి గొండ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని జుక్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన ఒకరు అనారోగ్యానికి గురికావడంతో ఎమ్మెల్యే హన్మంత్ షిండే సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా నిధులు మంజూరు కావడంతో శుక్రవారం మండల ప్రజాప్రతినిధులు నీలుపటేల్ చెక్కును లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో మండలస్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

ఉచిత కంటి వైద్యశిబిరం

నవతెలంగాణ-పిట్లం

ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించినట్లు అధ్యక్షుడు ఎస్‌వీ కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఆప్తాలమిక్ అసిస్టెంట్ హరి కిషన్‌రావు 71 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 9 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం బోధన్ కంటి ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. కాగా ఇద్దరికి కంటి జబ్బు అధికంగా ఉండడంతో వారిని హైదరాబాద్ సరోజినీ దేవి హాస్పిటల్‌కు పంపినట్టు తెలిపారు. 14 మందికి దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించి వారికి అద్దాల నిమిత్తం రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. మరి కొంతమందికి ఐడ్రాప్స్ మందులు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సమద్, హెడ్ నర్స్ శైలజ, సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

బీజేపీ ఎల్లారెడ్డి మండల శాఖ తరపున గతంలో రోడ్డు, భవనాల ప్రభుత్వ కార్యాలయంలో రెండుసార్లు వెంకటాపూర్ అగ్రహారం వెంకటాపూర్, మౌలాన్కేడ్, రేపల్లెవాడ, సోమరేగడి తండాలోని చిన్నచిన్న తాండాలకు గ్రామాలకు సంబంధించిన రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు శుక్రవారం వినతిపత్రాలను అందజేశారు. పంచాయతీరాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులు మాట్లాడుతూ.. వెంకటాపూర్ గ్రామానికి సంబంధించిన రోడ్డు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు అలాగే మిగిలిన గ్రామాలకు సంబంధించిన పూర్తి వివరాలను పైఅధికారులు దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ దేవేందర్, జిల్లా నాయకులు బాలకిషన్, పార్టీ పట్టణ అధ్యక్షులు సతీష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కురుమ సాయిబాబా, బీజేవైఎం మండల అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని శివ్వాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ మాధవి బలరాజ్‌గౌడ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరస్వతి మందిరం నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం మంధర్న గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ గంగాధర్ సరస్వతి దేవీ మందిరం నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాగర్ బాయ్, హెచ్ఎం సురేఖ, స్కూల్ చైర్మన్ జ్ఞానేశ్వర్, సంజు పటేల్, సుభాష్ పటేల్, సుధాకర్ పటేల్, రాజుపటేల్, గోవింద్ పటేల్, శివరాజ్ పటేల్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగ్స్ పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిమాసానిపేట్ లో హెల్పింగ్ హాండ్స్, జీవదాన్ హైస్కూల్ విద్యార్థులు కలసి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను చదువులో ప్రోత్సహించడం కోసం వారికి అవసరమైన స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్, కంపాస్ బాక్స్‌లు, గొడుగులు, పెన్స్, పెన్సిల్‌ను 6 నుంచి 10వ తరగతికి చెందిన 100 మంది విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ వెంకట రమణ, జీవదాన్ వైస్ ప్రిన్సిపాల్ జోబిష్, స్మిత, సతీశ్‌గౌడ్, ముకీద్, సురేష్, ప్రకాష్, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని మున్సిపల్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని బోధన్ రోడ్డు, మాలపల్లి ఖాన్‌సాబ్ సిమెంటు షాప్ వద్ద అలి సాగర్ ఫీడర్ పైపు లైను ఎత్తు పెంచి మారుస్తున్న కారణంగా నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు. నాగారం, ఇంద్రాపూర్, వినాయక్ నగర్, గోల్ హనుమన్, ఎల్లమ్మ గుట్ట, సుభాష్ నగర్, నాందేవ్ వాడ, గంగస్తాన్, హమాల్వాడి, దుబ్బ, గౌతం నగర్, కంఠేశ్వర్, చంద్ర శేఖర్ కాలనీ, ఎల్లమ్మగుట్ట, పోచమ్మ గల్లి, గోల్ హనుమాన్, అర్సపల్లి, మాలపల్లి, అహ్మద్ పుర కాలనీ, హబీబ్ నగర్ తదితర ప్రాంతాల ప్రజలు గమనించామని తెలిపారు.

రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-వేల్పూర్

రైతు బీమా పథకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఏవో తలారి నర్సయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 జూన్ 2023 వరకు కొత్తగా పట్టా బుక్కులు వచ్చిన రైతులు 18 నుండి 59 సంవత్సరాలు వయసు గల రైతులు రైతు బీమాకు అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు పట్టా పాస్ బుక్ రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డుతో నమోదు ఫారంను ఏఈఓ కానీ మండల కార్యాలయంలో గాని సమర్పించాలని తెలిపారు. రైతు బీమాకి నమోదు కోసం ఆగస్టు 5 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మండలంలో మొత్తం 471 కొత్తగా వచ్చిన రైతుల వివరాలు ఆన్లైన్లో వచ్చాయని తెలిపారు.

వర్షాలు పడి రైతన్నలు సంతోషంగా ఉండాలి



బోనాలతో వెళ్తున్న ఆర్యవైశ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వర్షాలు సక్రమంగా పడి పంటలు రైతన్నలు సంతోషంగా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్య నారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఆర్యవైశ్య సోదరీమణులు 350 ఘటాలతో పురవీధుల గుండా తీసుకెళుతూ వాసవి మాత ఆలయంలో జలాభిషేక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్య నారాయణ హాజరై పాత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గౌతమ్ నగర్‌లో రేణుక ఎల్లమ్మను దర్శించుకుని ఆయన మాట్లాడుతూ.. వర్షాలు సక్రమంగా పడి పంటలు రైతన్నలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండా వీరశేఖర్, ప్రధాన కార్యదర్శి కస్పు సంపత్, వాసవి మాత ప్రధాన కార్యదర్శి పాల్తి రవికుమార్, ఉపాధ్యక్షులు యాంసాని రవి, లాబిశెట్టి శ్రీనివాస్, బిజెపి నాయకులు పంచా రెడ్డి లింగం, నాగోల్ల లక్ష్మీనారాయణ, బూర్గుల వినోద్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

చెరువులోకి వరద కాలువ తూము ద్వారా నీటి విడుదల



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్ చెరువులోకి వరద కాలువ తూము ద్వారా శుక్రవారం నీటిని విడుదల చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో నేపథ్యంలో చెరువు ఆయకట్టు కింద పంటలు దెబ్బతింటున్నాయని రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువలో నీటి ప్రవాహం ఉన్నందున వరద కాల్వ తూము ద్వారా నీటిని విడుదల చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం గోదావరి జలాలను నాగపూర్ చెరువు నింపుకోవడానికి వరద కాలువ తూముద్వారా నీటిని విడుదల చేశారు. ముందుగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వరద కాలువ తూము వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బసకొండ మహేష్, బిఆర్ఎస్ మండల నాయకులు పాలేపు రవికిరణ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సదుల్లా రాజన్న, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆర్మూర్

ఈ వర్షాకాలంలో గర్భవతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలోని పిప్రి గ్రామ అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వెంకట రమణమ్మ అన్నారు. మండలంలోని మంథిని గ్రామంలో శుక్రవారం అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని మూడు నుంచి ఏడు సంవత్సరాల లోపు పిల్లలు గల ఇండ్లను సందర్శించామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ కంటేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల 38,43 డివిజన్‌లలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. రెండు డివిజన్‌లలో కోటి రూ.లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు,బీటీ రోడ్డు, డ్రైనేజి పనులను ప్రారంభించారు. 43వ డివిజన్‌లో పంచాయతీ రాజ్ కాలనీలో నిర్మించిన ఓపెన్ జిమ్ ని ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,కార్పొరేటర్లు గడుగు రోహిత్, గోపిడి స్రవంతి రెడ్డి, కోఆప్షన్ సభ్యులు దారం సాయిలు, బీఆర్ఎస్ నాయకులు గదేపాక సహదేవ్, ఎర్రం గంగాధర్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పనులు పరిశీలన

పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు నిజామాబాద్ నగరం లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి శుక్రవారం పలు సూచనలు చేశారు. ఆర్‌యూబి వద్ద మహనీయుల వాల్ పెయింటింగ్ ని పరిశీలించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పారిశుధ్య పనులు, మంచి నీటి సరఫరా, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మున్సిపల్ భవనం, అహ్మది బజార్ సమీకృత మార్కెట్‌ను పరిశీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా, మున్సిపల్ అధికారులు సాగర్, మురళి మోహన్, రషీద్, ఆర్ అండ్ వి అధికారులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి గోర్తి ఈశ్వర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదివే చరణ్ అనే విద్యార్థికి టెన్త్‌లో 9.7 మార్కులురాగా గోర్తి ఈశ్వర్ ట్రస్ట్ వారు ఉషాబాల పవన్ కుమార్ సారథ్యంలో పాటుకూరి తిరుపతి రెడ్డి ట్రస్టు ఉమ్మడి జిల్లా బాధ్యులు రూ. 10వేల రూపాయల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, పాఠశాల పూర్వ విద్యార్థి బోన్ల శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఆర్‌టీ, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- డిఈడీ, బిఈడి నిరుద్యోగుల అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ-కంఠేశ్వర్

టిఆర్టి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిఈడి, బీఈడీ, నిరుద్యోగుల అభ్యర్థుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డిఈడి, బిఈడి, నిరుద్యోగ అభ్యర్థుల సంఘం అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2022 మార్చ్‌లో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగ కల్పన ప్రకటనలో భాగంగా 12 వేల ఉపాధ్యాయుల ఖాళీల గురించి ప్రస్తావించి ప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. గత సంవత్సరం జూన్ 12న టెట్ నిర్వహించారని, డీఎస్సీ, టిఆర్టి మాత్రం ఇప్పటివరకు నిర్వహించపోవడం వల్ల దాదాపు 4 లక్షల మంది అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి టెట్ పరీక్షకు సంబంధం లేకుండా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్త డి ఈ డి, బిఈడి, నిరుద్యోగ అభ్యర్థుల సంఘ అభ్యర్థులను ఏకం



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగ అభ్యర్థులు

చేసి ఈ నెల 18న రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయ ముట్టడిస్తాని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సాయి, దత్తు, మహేష్, మౌన శ్రీ, జ్యోతి,స్వప్న, కృష్ణవేణి, సమీర, సుధాకర్, రవి, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు 'విజయ్' విద్యార్థులు

- అంతర్ జిల్లా ఫుట్‌బాల్ టీంలో విజయ్ విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ వారు సబ్ జూనియర్ విభాగంలో జిల్లాస్థాయి పోటీలు జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్ ఆవరణలో బుధవారం నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎన్.తేజస్ (10వ తరగతి), బి.సురేష్ (9వ తరగతి), అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ వి.ప్రభాదేవి తెలిపారు.



స్విమ్మింగ్‌కు ఎంపికైన విద్యార్థులు

9వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. పోటీలో పాల్గొన్న సి.హెచ్ హరిణి యాదవ్ (7వ తరగతి), సి.హెచ్. జాహ్నవి, వి.అక్షిత, మధుశ్రీ (8వ తరగతి), ఎస్.అక్షయారెడ్డి (9వ తరగతి) విద్యార్థులను విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ వి.ప్రభాదేవి ప్రశంసించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి, బాల్కొండ మండలాలలో పలువురు బాధిత కుటుంబాలను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ లో సోమ బాజమ్మ చౌట్ పల్లిలో రాజేశ్వర్, కమ్మర్‌పల్లి లో వార్డు సభ్యుడు సంపంగి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాల్కొండ మండలంలో మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ పత్రిక విలేకరి, వార్డు సభ్యులు పిల్లేండ్ల శివప్రసాద్ తండ్రి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారిని పరామర్శించారు. అదేవిధంగా ఎ ట్యూబ్ ఛానల్ రిపోర్టర్ బొమ్మేన ప్రశాంత్ సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయనను పరామర్శించారు. కిసాన్ నగర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ ద్యావతి పోశెట్టి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.



పరామర్శిస్తున్న మంత్రి

బీఆర్ఎస్ పార్టీ బీసీ విభాగం కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జెల మనోహర్ ఇటీవల మెట్ పల్లిలో శివారులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. మంత్రి వెంట కమ్మర్ పల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బద్దం చిన్నారెడ్డి, ఎంపీటీసీలు మైలారం సుధాకర్, పిప్పర అనిల్, ఏశాల నరసయ్య సర్పంచులు మారు శంకర్, గడ్డం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, చింత గణేష్, నవీన్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బాల్కొండ మండలంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు దాసరి లావణ్య వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్, ఎంబరి శరత్, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు ఆకుల నరేందర్, సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డి, సర్పంచ్లు భూస సునీత నరహరి, మానేటి తులసి నాగభూషణం, మంథని చిన్నయ్య, నోముల రవి, చాట్లపల్లి వనజ గోవర్ధన్ గౌడ్, గడ్పంద కల్పన అనీల్, సంతకుల సాయమ్మ జువ్వన్న, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

లైన్ మెన్ తీరుపై గ్రామస్తుల మండిపాటు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం రాత్రి విద్యుత్ లోపం కారణంగా దాదాపు గ్రామంలో సగభాగం వరకు ఇండ్లల్లో టెలివిజన్లు, ఫ్రిజ్ లు, కూలర్లు, విద్యుత్ దీపాలు కాలిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. స్థానిక విద్యుత్ లైన్ మెన్ కిషోర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరా, అవసర సమయాల్లో ఫోన్ చేస్తే కూడా రెస్పాన్స్ కాకుండా వుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. లైన్ మెన్ కిషోర్ వ్యవహారంలో విద్యుత్ ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లైన్ మెన్ కిషోర్ స్థానంలో మరొకరిని నియమించాలని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. లేకుంటే ఈ విషయాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుప్రియ



పరిసరాలను పరిశీలిస్తున్న వైద్యురాలు సుప్రియ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రజలు తమ చుట్టూ ఉండే పరిసరాలను తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుప్రియ అన్నారు. శుక్రవారం మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ దోమలు పెరగకుండా చూసుకోవడం ద్వారా మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు రాకుండా ఉంటాయని తెలిపారు. వర్షాకాలంలో ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలవకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేసుకోవాలని, మందులు వాడాలని ఆమె తెలిపారు. పలు ఇండ్లను సందర్శించిన ఆమె ఎక్కువ రోజులుగా నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి సత్యనారాయణ, ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ముప్కాల్

నూతనంగా పట్టాదారు పాస్ బుక్‌లు పొందిన రైతుల నుంచి ముప్కాల్ మండల వ్యవసాయాధికారులు రైతు బీమా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. రైతుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆన్ లైన్ లో పొందుపరుస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలున్న ఏఈవోలను సంప్రదించాలని కోరారు.

50 ఏళ్ల కల సాకారం

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గత 50 ఏళ్ల కల ఎట్టకేలకు ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషితో సాకారం కాబోతుందని ధర్పల్లి జడ్పీటీసి, ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సభ్యులు బాజిరెడ్డి జగన్ మోహన్ అన్నారు.శుక్రవారం ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి, సంస్థాన్ సిర్నాపల్లి గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి ఐమ్యాక్స్ లైట్లను స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మోహన్ మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న రైతుల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే ఒక రోల్ మాడల్‌గా నిలిచారన్నారు. రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమీ లేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లేని ప్రేమను చూపించుకోవడానికి గ్రామాన తిరుగుతున్నారని తెలిపారు. సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో 11కెవి విద్యుత్ లైన్ తమ నివాస గృహాలపై నుంచి వెళుతుందని, తామంతా గత 50 ఏళ్ల గా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పలుమార్లు ఆనాటి పాలకుల దృష్టికి తీసుకుని వచ్చిన దాన్ని తొలగించకుండా నిర్లక్ష్యం చేశారని గ్రామస్తులు,కాలని వాసులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకుని వచ్చారని తెలిపారు. వెంటనే నివాస గృహాల నుండి వెళ్తున్న 11కేవి విద్యుత్ తీగలను, స్తంభాలను తొలగించడానికి విద్యుత్ శాఖ అధికారులకు చెప్పారని, త్వరలోనే పనులు పూర్తి అవుతాయని అన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మూడు అలయాలకు ట్రాన్స్ఫార్మర్, స్తంభాలు వేసి విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించినట్లు బజిరెడ్డి జగన్మోహన్ తెలిపారు. అనంతరం బాజిరెడ్డి జగన్ మోహన్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, వైస్ ఎంపిపి బుసని అంజయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి గంగా దాస్, సర్పంచ్ లు తెలు విజయ్ కుమార్, మోహన్ నాయక్, విజయలక్ష్మి లక్ష్మారెడ్డి, ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, సినియర్ నాయకులు పాశం కుమార్, వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు బిరిష్ శేట్టి, యూత్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, సొసైటీ చైర్మన్ చింతంపల్లి గోవర్ధన్ రెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న బాజిరెడ్డి జగన్

దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం

- ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త
- రైతులకు ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

రైతు లకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వకూడదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని వర్ని చౌరస్తాలోని పవర్ హౌస్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి తయారు చేసుకున్న సీక్రెట్ మ్యానిఫెస్టోని అమెరికాలో విడుదల చేశారని, అక్కడ మాట్లాడితే తెలంగాణలో తెలవదు అనుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సంక్షేమ పథకాలు, 24 గంటల కరెంటు రద్దు చేసి మళ్లీ పాత రోజులు తెస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి ఉండదు..సంక్షేమ పథకాలు ఉండవు, రైతుబంధు ఉండదు , 24 గంటల కరెంటు రద్దు చేస్తారని అన్నారు. చంద్రబాబు పాలనలో హైదరాబాదులో విద్యుత్ కోసం ధర్నా చేస్తే ఎన్కౌంటర్లు చేసిన ఘనత వాళ్లదైతే, భారతదేశ రాజధానిలో రైతులు ధర్నా చేస్తే ట్రాక్టర్లతో తొక్కించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు సూదం రవి చందర్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, యెనుగందుల మురళి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, రైతు విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

22న కళాకారుల ర్యాలీ

సాహితీ సమ్మేళనం

- జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి
- నిధులు కేటాయించిన ఎమ్మెల్సీ

కవితకు కృతజ్ఞతలు : జాగృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా సాహిత్య అభిమానుల తెలంగాణ వాదుల చిరకాల ఆకాంక్ష సహకారం చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన చారి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నగరంలోని భారత జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22న ఖిల్లా జైలులో తెలంగాణ ప్రజా కవి దాశరథి కాంస్య విగ్రహం ఆవిష్కరణ. జైలు గది పునరుద్ధరణ, వెయ్యిమంది కళాకారులతో నగరంలో భారీ ర్యాలీ, 200 మంది సాహిత్య అభిమానులతో సాహితీ సమ్మేళనం, తెలంగాణ వాదుల కోరిక మేరకు తన ఎమ్మెల్సీ నిధులనుండి 40 లక్షలు కేటాయించి పనులు ఎమ్మెల్సీ కవిత పూర్తిచేయించారని తెలిపారు. దాశరధి జయంతి అయిన ఈనెల 22న నగరంలో కళాకారుల భారీ ర్యాలీ. అనంతరం ఖిల్లా జైలు గది ప్రారంభం. కాస్య విగ్రహం ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార అనధికార ప్రముఖులు, దాశరధి, వట్టికోట కుటుంబీకులు సాహితీవేత్తలు తరలివస్తున్నారని తెలిపారు. కవి సమ్మేళనాలు, దాశరధి సినీ గీతాల విభావరి. కళాకారుల ఎంపికలో జిల్లా కళాకారులకు ప్రాధాన్యం ఉండాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారని తెలిపారు. కార్యక్రమాల ఏర్పాటు కోసం సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎమ్మెల్యే గణేష్ బిగాల గురువారం జైలును సందర్శించారని చెప్పారు. సమావేశ లో భారత జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, నరాల సుధాకర్, జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ శ్రీనివాస్ ఆర్య, పులి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.